మండపేట

• మండపేట • అనపర్తి

ప్రజలకు అందుబాటులో ఉండాలి

మండపేట, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గంలో జనసేన తిరుగులేని మెజార్టీతో దూదాపు అన్ని స్థానాల్లో విజయం సాధించడంపై ఏపీఐడీసీ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ హర్షం వ్యక్తంచేశారు. జనసేన తరపున పోటీచేసి విజయం సాధించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులను ఆయన అభినందించారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారి మన్ననలు పొందాలని సూచించారు. మండల, జిల్లా స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాల్లో అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కూటమి పొత్తులో భాగంగా కేటాయించిన స్థానాల్లో విజయం సాధించిన నేపథ్యంలో ప్రజల్లో పార్టీకి మరింత నమ్మకం పెంచేలా వ్యవహరించాలని కోరారు.

మూడు చోట్ల ఏకగ్రీవం
ఒకటే వైకాపా సొంతం

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి మండలంలోని ఎంపీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయంతో ఆధిక్యాన్ని చాటుకున్నారు. మండలంలో 20 ఎంపీటీసీ స్థానాలు ఉండగా రామవరం 1 భాజపా అభ్యర్థి మండ లక్ష్మీప్రసన్న, రామవరం 2 స్వతంత్ర అభ్యర్థి ఆదాడి చినసత్యనారాయణ, పెడపర్తి నుంచి తెదేపా అభ్యర్థి పాండ్రంకి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 17 స్థానాలకు ఎన్నికలు జరగ్గా తెదేపా 12, భాజపా 2, జనసేన 2 స్థానాలు దక్కించుకున్నాయి. వైకాపా ఒక స్థానానికే పరిమితమైంది.

ఎమ్మెల్యే స్వగ్రామంలో ఎన్నిక ఏకగ్రీవం

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అర్ధ శతాబ్దపు రాజకీయ వైరి పక్షాల మధ్య కక్షలు శాంతించాయి. విభేదాలకు పాతరేసి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్నేహహస్తం చాచడంతో ఆయన స్వగ్రామం అనపర్తి మండలం రామవరంలో రాజకీయ కక్షలకు తెరపడింది. ప్రత్యర్థి వర్గానికి చెందిన సత్తి వీరారెడ్డి కుమారులతో కలిసి గ్రామాభివృద్ధే ధ్యేయంగా ప్రాదేశిక ఎన్నికల్లో సయోధ్య సాధించారు. రామవరంలోని రెండు ఎంపీటీసీ స్థానాల్లో భాజపా అభ్యర్థి మండ లక్ష్మీప్రసన్నకు ఎంపీటీసీ 1 స్థానాన్ని, సత్తి వీరారెడ్డి వర్గమైన ఆదాడి చినసత్యనారాయణకు రెండో స్థానాన్ని కేటాయించి ఏకగ్రీవం చేశారు. రాజకీయాలను వ్యక్తిగత శత్రుత్వంగా కాకుండా కేవలం సిద్ధాంతాల పరంగా చూడాలని చాటిచెప్పారు. పదవుల కంటే గ్రామంలో ప్రశాంతత, భవిష్యత్తు తరాల భద్రతే ముఖ్యంగా పోటీని తప్పించి ఎంపీటీసీ స్థానాలు సామరస్యంగా పంచుకునేలా ఎమ్మెల్యే నల్లమిల్లి చర్యలు తీసుకున్నారు.


రామవరం ఎంపీటీసీ 1 లక్ష్మీప్రసన్న


ఎంపీటీసీ 2 చినసత్యనారాయణ


ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద విజేతలు, నాయకులతో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, మనోజ్‌రెడ్డి

కూటమికి ఓటర్ల బలం మరింత పెరిగింది
వైకాపా అడ్డాలోనూ జయకేతనం

రంగంపేట, న్యూస్‌టుడే: కూటమికి ఓటర్లు అండగా నిలిచారని, ప్రాదేశిక ఫలితాలే దీనికి నిదర్శనమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. రాజానగరంలోని నన్నయ యూనివర్సిటీ ఆవరణలో విజేతలను శనివారం ఆయన అభినందించారు. వైకాపా అడ్డాగా ఉన్న స్థానాల్లో కూటమి అఖండ విజయం సాధించిందని చెప్పారు. బిక్కవోలు, అనపర్తి మండలాల్లో బలంగా ఉన్న వైకాపా ప్రస్తుత ఎన్నికల ఫలితాలతో కనుమరుగయ్యే పరిస్థితిలోకి పచ్చిందన్నారు. తెదేపా నియోజకవర్గం ఇన్‌ఛార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి విజేతలను ప్రశంసించారు.

సైకిల్ జోరు..
నిరుత్సాహంలో వైకాపా శ్రేణులు

100 శాతం స్ట్రైక్ రేట్ సాధించిన జనసేన

రాయవరం: ప్రాదేశిక ఎన్నికల్లో సైకిల్ జోరు పెరిగింది. కూటమి పోటీచేసిన 19 స్థానాల్లో 13 స్థానాలు కైవసం చేసుకోగా అన్ని స్థానాల్లోనూ పోటీచేసిన వైకాపా ఆరు చోట్ల విజయం సాధించింది. తెదేపా తొమ్మిది, జనసేన నాలుగు కలిపి మొత్తం 13 స్థానాల్లో కూటమి జెండా ఎగిరింది. పసలపూడి 1, 2, మాచవరం 1, 2, సోమేశ్వరం-1, వి.సావరంలో వైకాపా గెలుపుబాట పట్టారు. పొత్తులో భాగంగా పోటీచేసిన నాలుగు స్థానాల్లోనూ జనసేన అభ్యర్థులు విజయంతో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించారు. రాయవరం-1 స్థానం నుంచి తెదేపా అభ్యర్థి కాలా అనంతలక్ష్మి 1,015 ఓట్ల ఆధిక్యం సాధించగా మాచవరం 1 అముజూరి జె.వి.డి.భవానీ (వైకాపా), వెంటూరు 1 నున్న కాంతామణి 14 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.


ఎన్నికల్లో విజేతలను గ్రామంలోని తోడ్కొనివస్తున్న కూటమి శ్రేణులు


అంగర ఎంపీటీసీ విజేత గోగులమ్మను అభినందిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

ఎమ్మెల్యేతో ఎంపీటీసీ విజేతల భేటీ

మండపేట, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం నుంచి ఎంపీటీసీ సభ్యులుగా విజయం సాధించిన పలువురు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. మండపేటలోని పార్టీ కార్యాలయానికి శనివారం వచ్చినవారిని ఎమ్మెల్యే అభినందించారు. వడ్లమూరు అభ్యర్థి గుణ్ణం సూర్యకమలాదేవి, మాచర నుంచి వను మౌనిక, అంగర నుంచి గోగులమ్మ, కాలేరు అభ్యర్థి పెయ్యాల యాకోబు తదితరులను ఎమ్మెల్యే అభినందించారు.





బహిరంగ వేలం ప్రకటన

మహారాజశ్రీ అనపర్తి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. No. 61/2025 in **O.S. No. 106/2025**

Between:

మన్నె రత్న కుమారి, W/o. మన్నె శ్రీనివాస్, వయస్సు 42 సం.. R/o. డోర్.నెం.5-92 కంసాలి వారి వీధి, ఇంద్రపాలెం గ్రామం. కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జె.సి.జె.సి. .....DHR/ వాది

మరియు

కొవ్వూరి గోవింద రెడ్డి, S/o. వీర రాఘవ రెడ్డి, వయస్సు 50 సం., డోర్.నెం.3-52, కొమరిపాలెం గ్రామం, బిక్కవోలు మండలం, అనపర్తి జె.సి.జె.సి .....JDR/ ప్రతి వాది

పై నెంబరు E.P. దావా గ్రంథమునకు సంబంధించి ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కోర్టువారి ఎదుట ది.23-11-2026 ఉదయం 10.30 గం. నిఅల నుండి బహిరంగ వేలం ద్వారా అమ్ముటకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున ఆసక్తి గల కొనుగోలుదారు సదరు పై కోర్టువారి ఎదుట పైన చెప్పిన సమయమునకు హాజరై వేలంపాటలో పాడుకొనగలరు.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు సబ్-రిజిస్ట్రీ, బిక్కవోలు మండలం, కొమరిపాలెం గ్రామ పంచాయతీ, బ్లాక్ నెం.3, కొమరిపాలెం గ్రామంలోని సర్వే నెం.309/4లో ఉన్న 182.75 చదరపు గజాల విస్తీర్ణం గల ఖాళీ స్థలములో పాత డోర్.నెం.3-70, కొత్త డోర్.నెం.3-52 గల ఆర్.సి.సి. భవనం ఉంది, ఈ క్రింది సరిహద్దుల లోపల ఉంది:

తూర్పు: 43.06 అడుగులు పెదపూడి సాంబశివ దుర్గాప్రసాదరావు గారి ఇల్లు, **పడమర:** 38.00 అడుగులు వెలగల వెంకట రెడ్డి గారి ఆస్తి, **ఉత్తరం:** 42.06 అడుగులు మేడపాటి సత్యనారాయణ రెడ్డి మరియు వెలగల వెంకటరెడ్డి గార్ల ఆస్తి, **దక్షిణం:** 38.0 అడుగుల రోడ్డు (రాజ వీధి)

182.75 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం, దీనిలో పాత డోర్.నెం.3-70, కొత్త డోర్.నెం.3-52 గల ఆర్.సి.సి. భవనం అన్ని రకాల సుఖభోగపు హక్కులు పైన పేర్కొన్న సరిహద్దుల లోపల మొదలైన వాటితో సహా ఉంది. పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య ఉన్న ఆస్తి మరియు దానికి సంబంధించిన అన్ని హక్కులు పూర్తిగా JDR (తీర్పు ఋణగ్రస్తుడు)కు చెందుతాయి.

DHR విలువ: **రూ.30,00,000/-**

ఆమీనా విలువ: **రూ.40,00,000/-**

JDR విలువ: Nil , SRO విలువ: **రూ.57,01,350/-**

వేలంపాట **Dt: 23-11-2026**

Further Hearing: **Dt. 30-11-2026**

అనపర్తి, Dt. 07-11-2026.

టి.వి.వి.రమణ మూర్తి, అడ్వకేట్, అనపర్తి
Cell: 96527 36367

వైకాపా మాజీ ఎమ్మెల్యే స్వగ్రామంలో కూటమి జెండా

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి మాజీ ఎమ్మెల్యే డా.సత్తి సూర్యనారాయణరెడ్డి స్వగ్రామమైన పొలమూరులో కూటమి విజయబావుటా ఎగరేసింది. గ్రామంలోని రెండు ఎంపీటీసీ స్థానాలను కూటమి కైవసం చేసుకుంది. కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా విజయం సాధించిన వాసంశెట్టి నాగేశ్వరరావు స్వగ్రామం కూడా ఇదే కావడం గమనార్హం. పొలమూరుతో పాటు వైకాపా కంచుకోటలైన పీరారామచంద్రపురం, కొప్పవరం, అనపర్తి గ్రామాల్లో అన్ని స్థానాల్లోను కూటమి అభ్యర్థులే విజయం సాధించడం విశేషం. మరో కంచుకోట అయిన కుతుకులూరు గ్రామంలో రెండు ఎంపీటీసీ స్థానాల్లో ఎంపీటీసీ 1 స్థానం తెదేపా అభ్యర్థి కైవసం చేసుకున్నారు.

నల్లమిల్లి ఇంట్లో సంబరాలు

అనపర్తి గ్రామీణం: పరిషత్తు ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయంతో రామవరంలోని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నివాసంలో సంబరాలు జరుపుకొన్నారు. ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మిఠాయిలు పంచుకున్నారు.

అన్ని స్థానాలూ కూటమివే..
బిక్కవోలులో కూటమి అభ్యర్థుల విజయం

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలు మండలంలోని 20 ఎంపీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. పోటీచేసిన 20 స్థానాల్లోనూ వైకాపా అభ్యర్థులు ఓటమి చవిచూశారు. గత ఎన్నికల్లో అన్ని స్థానాలను వైకాపా గెలుచుకుంటే ఈసారి ఫలితం తారుమారైంది.

మండపేట జడ్పీటీసీ విజేత నల్లమిల్లి వీరారెడ్డి

కేపీరోడ్డు (మండపేట): మండపేట జడ్పీటీసీ స్థానానికి కూటమి అభ్యర్థి నల్లమిల్లి వీరారెడ్డి 13,574 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. మండలంలో మొత్తం 64,472 మంది ఓటర్లు ఉండగా వీరిలో 42,951 మంది ఓట్లు వేశారు. కూటమి అభ్యర్థి వీరారెడ్డికి 27,635 ఓట్లు వచ్చాయి. వైకాపా అభ్యర్థి కూసు లింగదొరాజీకి 14,061 ఓట్లు పోలయ్యాయి. చెల్లనవి 1035 రాగా నోటాకు 412 మంది ఓటు వేశారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆకుల వీరవెంకటరావుకు 220 ఓట్లు వచ్చాయి.


ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న వీరారెడ్డి

పీఠంపై ఆశలు.. నేతల్లో చర్చలు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎంపీటీసీ స్థానాలకు జరిగిన సమరంలో కూటమి ప్రభంజనం సృష్టించింది. అనపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి అభ్యర్థులు అఖండ విజయాన్ని సొంతం చేసుకోవడంతో మండల పరిషత్ అధ్యక్ష పీఠం ఎవరిని వరిస్తుందోననే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కూటమి పొత్తుల్లో భాగంగా అనపర్తి ఎంపీపీ స్థానాన్ని తెదేపా చేజిక్కించుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో అనపర్తి మండలం కొప్పవరం నుంచి ఎంపీటీసీ సభ్యురాలిగా విజయం సాధించిన పోతంశెట్టి సుభాషిణి పేరు ఎంపీపీ స్థానానికి ప్రధానంగా వినిపిస్తోంది. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్, ఆ తర్వాత వైకాపాకు కొప్పవరం కంచుకోటగా గుర్తింపు పొందింది. అలాంటి స్థానం నుంచి విజయం సాధించిన ఆమెకు తగిన గుర్తింపునివ్వడానికి పార్టీ అధిష్ఠానం సిద్ధంగా ఉందని సమాచారం. ఈ నేపథ్యంలో ఆమె పేరు పార్టీ శ్రేణుల్లో ప్రధానంగా వినిపిస్తోంది. ఇక బిక్కవోలు ఎంపీపీ స్థానం భాజపాకు కేటాయిస్తారనే ప్రచారం జోరుగా నడుస్తోంది. బిక్కవోలు ఎంపీపీ పదవి పండల పాక ఎంపీటీసీగా గెలుపొందిన అనసూరి నాగేశ్వరరావుకు ఇవ్వొచ్చనే ప్రచారం సాగుతోంది. మరోవైపు రంగంపేట ఎంపీపీ స్థానం జనసేన పార్టీకి కేటాయించనున్నట్లు తెలుస్తుంది. నియోజకవర్గంలోని మూడు ప్రధాన పార్టీల మధ్య సఖ్యతను కాపాడుతూ అభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తెదేపా ఇన్‌ఛార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి కూటమి నాయకులతో కలిసి మంతనాలు సాగిస్తున్నారు.


పోతంశెట్టి సుభాషిణి

నీటి పాదుపు చిత్రాలు.. సృజనకు బహుమతులు

• 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

మండపేట, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎస్ఎస్‌వీవీ మున్సిపల్ పాఠశాలలో నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'వర్షపు నీటి సంరక్షణ విధానం.. పొదుపుగా వాడే మార్గాలు' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో సృజనాత్మక చిత్రాలతో బహుమతులు సాధించారు. 10వ తరగతి విద్యార్థినులు కె.ప్రవళిక ప్రథమ బహుమతి, ఎం.పావని దుర్గ ద్వితీయ బహుమతి, 8వ తరగతి విద్యార్థి ఎం.వెంకటకృష్ణ తృతీయ బహుమతికి ఎంపికయ్యారు. వీరికి 'ఈనాడు-ఈటీవీ' సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.గోపాలకృష్ణారెడ్డి అందించారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా జీవీవీ కుమారి, ఎండీ ముస్తాఫా వ్యవహరించారు.


చిత్రాలు వేస్తున్న విద్యార్థులు


విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

ఎస్‌వీఎస్‌ఆర్ కళాశాలలో..

పట్టణంలోని ఎస్‌వీఎస్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఆర్.మౌనిక ప్రథమ బహుమతి, ప్రథమ సంవత్సరం విద్యార్థిని ఆర్.షణ్ముఖప్రియ ద్వితీయ బహుమతి, ద్వితీయ సంవత్సరం విద్యార్థిని డి.ఉజ్వల తృతీయ బహుమతి సాధించారు. వీరికి కళాశాల ప్రిన్సిపల్ కె.అప్పలరాజు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఎస్.వి.ప్రసాదరెడ్డి, పి.సుశీల, సమర్పణకుమార్ వ్యవహరించారు.


చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న ఎస్‌వీఎస్‌ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు


విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్

వడిశలేరులో ఒకేసారి ఊరేగింపులు

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేట మండలం వడిశలేరు కూడలిలో శనివారం రాత్రి కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. వడిశలేరుకి చెందిన జడ్పీటీసీ కూటమి అభ్యర్థి ఆళ్ల శిరీష, వడిశలేరు ఎంపీటీసీ 2 స్థానం అభ్యర్థి పబ్బన ఫాల్గుణ విజయం సాధించగా ఎంపీటీసీ 1 వైకాపా అభ్యర్థి నిమ్మలపూడి శ్రీధర్ కూడా విజయం సాధించారు. వీరు ఎవరికి వారు ర్యాలీలు నిర్వహిస్తూ వడిశలేరు కూడలికి చేరుకొన్నారు. కూటమి, వైకాపా అభిమానులు పరస్పరం కేరింతలు కొడుతూ ఒకరికైకి మరొకరు వెళ్లడంతో ఉద్రిక్తతకు దారితీసింది. బందోబస్తు విధుల్లో ఉన్న ఎస్సై శివప్రసాద్ వెంటనే స్పందించి సిబ్బందితో వారిని అదుపు చేశారు. ఎవరి దారిన వారు వెళ్లేలా చర్యలు తీసుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.


వడిశలేరులో కూటమి, వైకాపా అభిమానుల జెండాలతో ర్యాలీ

2 షాపులు అద్దెకివ్వబడును

"అనపర్తి రైల్వేస్టేషన్" దగ్గర బ్యాచులర్ రూమ్స్ బిల్డింగ్స్ నందు గ్రౌండ్ ఫ్లోర్ 2 షాపులు అద్దెకివ్వబడును

98665 78900
94401 76435

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No.22/2026 in OS No.174/2023

వేలం ప్రకటన

Between
Indala Veerababu ...DHR
and
Nulu Srinivasa Rao ...JDR

పై నెంబరు EP ప్రకారం డి.హెచ్.ఆర్/వాదికి రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది.26-11-2026 ఉదయం 10.30 గంఅల నుండి పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు వేలం వేయబడును. సదరు వేలంలో పాల్గొనదలచిన వారు డి.హెచ్.ఆర్.నుగానీ, డి.హెచ్.ఆర్/వాది అడ్వకేట్ గారిని గానీ కలిసి సమాచారం పొందవచ్చును.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) రామచంద్రపురం సబ్‌రిజిస్ట్రార్‌లో చేరిన రాయవరం మండలం, పసలపూడి గ్రామపంచాయతీ ఏరియాలోని పసలపూడి గ్రామం తాలూకు 4వ ఖాకు, RCC డాబా D.No.4-153 in Rs No.328/5 గ్రౌండ్ ఫ్లోర్, ఆర్.సి.సి. ఫస్ట్ ఫ్లోర్ రేకుల షెడ్డుకు కొలతలు, హద్దులు

1వ ప్రతికి:
తూర్పు : గ.8-1-0ఱ్ఱు మీ.7-620లు అయిదు అడుగుల వెడల్పు గల రివాజు మార్గం
పడమర: గ. 8-0-0ఱ్ఱు మీ. 7-315లు మల్లిడి సీత గారి స్థలం
ఉత్తరం : గ. 11-2-3ఱ్ఱు మీ. 10-744లు ఇందలి 2వ ప్రతి
దక్షిణం : గ. 11-2-0ఱ్ఱు మీ. 10-668లు రాజవీధి
సదరు హద్దుల మధ్య చ.గ. 96-00ఱ్ఱు చ.మీ. 80-27లు స్థలం

2వ ప్రతికి:
తూర్పు : గ.2-0-0ఱ్ఱు మీ.1-829లు అయిదు అడుగుల వెడల్పు గల రివాజు మార్గం
పడమర: గ. 2-0-0ఱ్ఱు మీ. 1-829లు మల్లిడి సీత గారి స్థలం
ఉత్తరం : గ. 11-2-3ఱ్ఱు మీ. 10-744లు ఇందలి 3వ ప్రతి
దక్షిణం : గ. 11-2-3ఱ్ఱు మీ. 10-668లు ఇందలి 1వ ప్రతి
సదరు హద్దుల మధ్య చ.గ. 24-00ఱ్ఱు చ.మీ. 20-06లు స్థలం

3వ ప్రతికి:
తూర్పు : అ.16-06ఱ్ఱు మీ.5-063లు నాలుగు అడుగుల వెడల్పు గల దారి మార్గం
పడమర: అ. 16-06ఱ్ఱు మీ. 5-063లు మల్లిడి సత్యనారాయణరెడ్డి గారి స్థలం
ఉత్తరం : అ. 35-00ఱ్ఱు మీ. 10-675లు కొవ్వూరి రామారెడ్డి గారి స్థలం
దక్షిణం : అ. 35-00ఱ్ఱు మీ. 10-675లు ఇందలి 2వ ప్రతి
సదరు హద్దుల మధ్య చ.గ. 64-16ఱ్ఱు చ.మీ. 53-89లు స్థలం

సదరు హద్దుల మధ్య మూడు ప్రతులు వెరసి చ.గ. 184.16లు స్థలం, అందలి మేడ (గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి, ఫస్ట్ ఫ్లోర్ రేకుల షెడ్డు) తలుపులు, ద్వారబంధములు, పైకప్పు యావత్తు ఎలక్ట్రికల్ వైరింగ్, సర్వీసు మీటరు అందలి మామూలు రివాజు నీటినడక మార్గములు యావత్తు ఈజిమెంట్ హక్కులు సర్వం సహా

DHR విలువ : 9,00,000/-
అమీనా విలువ : 30,00,000/-

అనపర్తి, 06-11-2026.

శిరిగినీడి హరికృష్ణ, O.దుర్గాదేవి
అడ్వకేట్స్, రామచంద్రపురం

బిక్కవోలులో గుర్తుతెలియని మృతదేహం

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు శనివారం కనుగొన్నారు. జి.మామిడాడ వెళ్లే రహదారిలో జగనన్నకాలనీ సమీపంలో గుంత వద్ద మృతదేహం ఉన్నట్లు స్థానికుల సమాచారంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతిచెంది రెండు రోజులై ఉంటుందని భావిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేశారు.

బలభద్రపురంలో విగ్రహాల ఊరేగింపు

బిక్కవోలు, న్యూస్‌టుడే: బలభద్రపురంలో నిర్మించిన ఆలయంలో అయ్యప్ప స్వామి, శ్రీకృష్ణుడు, సంతోషిమాత విగ్రహాల ప్రతిష్ఠ సందర్భంగా శనివారం గ్రామంలో దేవతామూర్తులను ఊరేగించారు. ఈనెల 25న విగ్రహ ప్రతిష్ఠ జరగనున్న నేపథ్యంలో విగ్రహాలను రథంపై ఊరేగించారు. అయ్యప్ప మాలధారులు రథాన్ని లాగుతూ స్వామి నామస్మరణ చేశారు. భక్తులు స్వామివారికి హారతిచ్చి, బియ్యం, నగదు స్వాములకు సమర్పించారు.


రథంపై అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహంతో దీక్షధారుల ఊరేగింపు

సందడి లేని బాణసంచా దుకాణాలు

• ప్రమాదాలతో నిలిపివేసిన తయారీ

రాయవరం, న్యూస్‌టుడే: కోటి కాంతుల దీపావళి పండుగకు ప్రధాన ఆకర్షణ రంగురంగుల టపాసులే. అర్నబ్, మురసు తుపాన్లతో పంటలు నష్టపోయిన రైతులు బాణసంచా దుకాణ పరిసరాలకు వెళ్లకపోవడంతో అమ్మకాల సందడి కరవైంది. మాసూళ్లు సమయంలో కూలీలు, ఇతర వర్గాలకు ప్రస్తుతం పనులు లేకుండాపోయాయి. ఏటా టపాసుల విక్రయ దుకాణాల వద్ద కనిపించిన రద్దీ ఇపుడు కనిపించడం లేదు.


రాయవరం జడ్పీ పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన దుకాణాలు

నిర్మానుష్యంగా కేంద్రాలు..

రాయవరం శివార్లలో గత ఏడాది వరకు బాణసంచా తయారీ కేంద్రాలు ఎక్కువగా ఉండేవి. గతేడాదిలో స్థానిక గణపతి గ్రాండ్ ఫైర్ వర్క్స్‌లో పేలుడు సంభవించి యజమానితో సహా పదిమంది కార్మికులు దుర్మరణం చెందడం.. అనంతరం సామర్లకోట సమీపంలోని వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన భారీ విస్ఫోటంలో కొందరు కార్మికులు ప్రాణాలు కోల్పోవడంతో ఆయా తయారీ కేంద్రాలకు అధికారులు అనుమతివ్వలేదు. కొమరిపాలెం బాణసంచాగా పేరొందిన రాయవరం తయారీ కేంద్రాల్లో ఉత్పత్తి నిలిచిపోయింది. దీని ప్రభావం జిల్లావ్యాప్తంగా పడింది. తయారీ కేంద్రాలు నిర్మానుష్యంగా మారాయి. ఒకపక్క నిత్యావసరాల ధరలు పెరగడం, మరోపక్క తుపాన్లతో కూలీలకు పనులు లేక ఈ ఏడాది దీపావళి అమ్మకాల సండడి తగ్గిపోయిందని వ్యాపారులు చెబుతున్నారు.

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No.22/2026 in OS No.174/2023

వేలం ప్రకటన

Between
Indala Veerababu ...DHR
and
Nulu Srinivasa Rao ...JDR

పై నెంబరు EP ప్రకారం డి.హెచ్.ఆర్/వాదికి రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది.26-11-2026 ఉదయం 10.30 గం